ఆత్మ సంబంధమైన కట్టడపు రాయి నెం : 28

# ఎత్తబడు కృప - ఎత్తబడు విశ్వాసము

## (Rapturing grace - repturing falth)

(1 పేతురు 1:13)

"కాబట్టి మీ మనస్సు అను నడుము కట్టుకొని నిబ్బరమైన బుద్ధిగలవారై, యేసుక్రీస్తు, ప్రత్యక్షమైనపుడు, మీకు తేబడు కృప విషయమై సంపూర్ణ నిరీక్షణ కలిగియుండండి".

దీనిని గూర్చి దేవుని ప్రవక్త ఏమన్నాదో వినండి :

వధువు పిలువబడి మరియు ఎన్నుకొనబడి, జీవగ్రంధములో క్రమ పరచబడినపుడు, పరలోకమునుండి ఒక శబ్ధము వచ్చి, వధువు లోనికి ఎలాంటి పరిశుద్ధాత్మ బాప్తిస్మమును ఇస్తుందంటే, చివరకు ఆమెను ఈ భూమిమీద నుండి ఎత్తబడు కృపలోనికి తీసుకొని వెళు తుందని, ఆ కారణముచేతనే నేను దానిని తప్పక నమ్ముచున్నాను. దేవుడు దానిని వాగ్ధానము. చేసియున్నాడు.

సైన్సు, వ్యోమగాములు, మరియు ప్రతిదీ, ఎన్ని గురుతులు పైకెత్తినప్పటికి, మరియు వారు ఎన్నిలక్షల మైళ్ళు దూరములోనిది చూచినప్పటికి దాన్ని గూర్చి ఏమియు నేను లెక్క చెయ్యను. అక్కడ ఒక పరలోకము నిజముగా వున్నది, నిజానికి ఒక యేసు క్రీస్తు యున్నాడు, ఆయన శరీర రూపములో వచ్చి తన వధువును (తన సంఘమును) స్వీకరిస్తాడు! (థెస్స 4:16-17). కథ ఎంత పాతదిగా కనబడినప్పటికి లెక్కకాదు, అది ఇంకనూ సత్యమైయున్నది. దేవుడు ఆరీతిగా చెప్పియున్నాడు. విశ్వాసులు నమ్మనది అదియే. (1)

సంఘము ఎత్తబడుటను పొందకముందు, అది తప్పక ఎత్తబడు విశ్వాసమును కలిగియుండవలసినదని నేను నిజముగా నమ్ముదును. కనీసము దైవిక స్వస్థతను పొందు విశ్వాసమును మనము కలిగి యుండకుండ, ఎత్తబడు విశ్వాసమును అలా వేరుగా వుంచండి, కనీసము దైవిక స్వస్థతను పొందు విశ్వాసమును మనము కలిగిలేము. మనలను బ్రతికించి ఈ దేహమును మార్చివేసి ఎత్తుకొనుపోవు విశ్వాసమును మనము తప్పక కలిగియుండవలెను. (1 కొరింధీ 15:51-54). సజీవుడైన దేవుని శక్తిని కలిగిన ఒక సంఘము ఈ రాత్రి దాని దారిలో వున్నదని, ఆ మనుషులు ఇక్కడ మరియు, అక్కడ వారు మాటను పలికినపుడు, అది మెరుపువలె ప్రకాశిస్తుంది. మరియు ఒక సంఘము బయటకు వచ్చుచున్నది, మనస్తత్వ శాస్త్రము కాదు, ఏదో వేసికొనిన నటించే విశ్వాసము కాదు, కాని ఒక యధార్ధమైన, నిజమైన కల్తీలేని, పరిశుద్ధాత్మతో అభిషేకించబడి, బయటకు పిలువబడిన సంఘము, ఆమెన్ (2)

ఎత్తబడు కృపను గూర్చిన ఒక సంఘమును గూర్చి మీరు మాట్లాడండి, మనము మన ఆచారములను చించివేసినపుడు, మన సంఘ శాఖా సంభంధమైన విషయములను మర్చిపోయినపుడు, మరియు తిన్నగా దేవుని వాక్యము యొక్క మూలము మీదికి వచ్చినపుడు అది నెరవేరుతుంది.

అక్కడే మీయొక్క 5గురు బుద్ధిగల కన్యకలు తమ దివిటీలలో నూనెను కలిగిన వారున్నారు, ఎత్తబడు విశ్వాసమును కలిగినవారున్నారు. వారు ప్రవచనములను, అద్భుతములను, అన్ని గురుతులను నమ్ముచున్నవారు. ఈ 5గురు బుద్ధిగల కన్యకలు ఈ సమూహములో నుండి తీసుకొని పోబడ్డారు. మిగిలిన వారందరూ ఇంకను కన్యకలే, వారు నశించిపోలేదు, కాని వారు శ్రమల కాలము గుండా వెళతారు. యేసు అన్నాడు, వారు అక్కడ యుంటారు..., (మత్తయి 25:1-13). వారన్నారు, “మీ నూనెలో కొంచెము మాకు ఇవ్వండి, ఇప్పుడు మాకు పరిశుద్ధాత్మ కావాలి”. (4)

పరిశుద్ధమైన దేవుని యొక్క దైవోక్తులలో మిమ్మును మీరు, విశ్వాసములో, ఈ ఘడియ యొక్క విశ్వాసములో నిర్మించుకొనవలెనని నేను కోరుచున్నాను. విశ్వాసము ఎన్నడైనా ఏ యుగములో యున్న విశ్వాసము కంటే, ఎక్కువ విశ్వాసమును అది తీసికొనగోరుచున్నది, కారణము ఇది ఎత్తబడు, కొనిపోబడు విశ్వాసముగా యుండవలెను (యూదా3). (5)

ఇప్పుడు, గొప్ప బోధకుడా, నీ అతి అద్భుతమైన వాక్యములో మాకు నీవు నేర్పినట్లుగా, మేము మరణమములోనుండి జీవములోనికి దాటిపోయి యున్నామని తెలుసుకొన్నప్పుడు, మా హృదయములు కేవలము ఎత్తబడు కృపతో వణుకుచున్నవి. (యోహాను 5:24). ఇదంతయూ మమ్మును పిలిచిన మా యేసు క్రీస్తు మంచితనము ద్వారా జరిగియున్నది. ఆయన మమ్మును తన రక్తములో కడిగి, మమ్మును దేవుని సింహాసనము ముందు మచ్చలేనివారిగా, నింధారహితులుగా హాజరు పర్చి యున్నాడు. ఏలయనగా ఆయన మా పాపములను తనమీద వేసుకొనెను, మాకు పాపము లేదు. దేవుడు మా అతి క్రమములన్నియు. ఆయన మీద మోపినాడు. ఆయన మా పాపముల నిమిత్తము నలుగగొట్టబడినాడు (యెషయ 53:4-7). ఓ, ఎంత మనము ఆయనను ప్రేమింతుము, ఆ దేవుని గొప్ప గొట్టె పిల్ల, (6)

ఇప్పుడు మనము ఎరిగి యున్నట్టుగా, ఒకరు కొన్ని క్షణముల క్రితము నన్ను ఎత్తబడుటను గూర్చి, ఆయన రాకడను గూర్చి అడిగారు. కాలమంతా అయిపోయే వరకు మనము జీవించియున్నాము. ఇప్పుడు ఎత్తబడుట సమీపమైయున్నది. మనము ఎత్తబడు విశ్వాసము కొరకు ఎదురుచూస్తున్నాము, అది సంఘములలోని వధువును లాగి ఏకముగా సమకూర్చి, దానికి సహజాతీతమైన శక్తిని ఇచ్చును, అదిప్పుడు మనము జీవించుచున్న ఈ శరీరములను మార్చును (ఫిలిఫ్పీ. 3:20-21), నేలమీద చచ్చిపడియున్న వానిని, (లేక ఆవరణములో చనిపోయిన వానిని) తిరిగి జీవమునకు లేపి మనముందు

హాజరు పర్చియున్న దేవుని మనము చూశాము. కాన్సర్ ఒక మనిషిని నీడవలె తినవేసిన తరువాత, మరలా అతనిని మనముందు బలమైన, ఆరోగ్యము గలవానిగా అతనిని లేపిన దేవుని మనము చూచినపుడు, అది తప్పక మనకు ఎత్తబడు విశ్వాసమును ఇవ్వవలెను. ఆకాశము నుండి ఆ మెరుపు ప్రకాశించినపుడు, బూర ఊదబడినపుడు, క్రీస్తు శరీరము (ఆయన సంఘము) త్వరగా సమకూర్చబడి ఏకముగా, రెప్పపాటులో మార్పు చెంది, పరలోకమునకు తీసుకొని .... (7)

దేవుని వాక్య ప్రకారము, ఈ రాత్రి మీకు దానిని చూపుటకు దేవుడు నాకు సహాయపడినట్లుగా, పెంతికొస్తు యుగము యొక్క ముగింపులో మనము తప్పక ఒక వర్తమానికుని పొందవలసియున్నది. ఆ వర్తమానికుడు ఆ విడిచి పెట్టబడిన చివరలన్నిటిని తీసుకొని, సంఘము ఎత్తబడుటకొరకు, దేవుని యొక్క పూర్తి రహశ్యమును ఆమెకు బయలుపర్చును. తరువాత కనీసము వాక్యములో వ్రాయబడని ఏడు మర్మమైన ఉ రుములు ముందుకు వచ్చుచున్నవి. అది నిజము. వధువును ఎత్తబడు విశ్వాసమునకు ఏకముగా సమకూర్చుటకు ఈ చివరి దినములలో ఆ ఏడు ఉరుములు బయలు పర్చబడునని నేను నమ్ముదును. కారణము ఇప్పుడు మనము కలిగియున్న దాని ద్వారా, దానిని మనము చేయలేము. ఇంకా మనము అడుగు ముందుకు వేయవలసినది. ఏదోయున్నది, కనీసము మనము దైవిక స్వస్థతను పొందుటకు తగినంత విశ్వాసమును కలిగిలేము. ఒక్క క్షణములో మనము మార్పు చెంది, ఈ భూమి మీదనుండి పైకి తుడిచిపెట్టుకు పోవుటకు మనకు తగినంత విశ్వాసము తప్పక యుండవలసియున్నది. ఒక్క క్షణము తరువాత మనము దానిని కనుగొంటాము, ప్రభువు చిత్తమైతే, అది ఎక్కడ వ్రాయబడి యున్నదో కనుగొంటాము.

ఆలోచించండి, అతడు దానిని వ్రాసియున్నాడు, ఆ ఏడు ఉరుములను వ్రాయుటకు అతడు ప్రారంభించగా, ఆయన అన్నాడు, "దానిని వ్రాయవద్దు", అతడు చూసిన సమస్తమును వ్రాయుటకు అతడు ఆజ్ఞాపించబడ్డాడు. కాని ప్రకటన 10వ? అధ్యాయములోని ఈ ఉరుముల శబ్ధము పలికినపుడు, ఆయన అన్నాడు, "వాటిని ఏమాత్రము వ్రాయవద్దు". (ప్రకటన 10:1-7) అని మర్మములైయున్నవి. అవి ఇంకనూ ఏమైయున్నవో మనకు తెలియదు, కాని నా ఉద్దేశ్యము అవి తిన్నగా బయలు పర్చబడతాయి. మరియు అవి బయలు పర్చబడినపుడు, అది ఎత్తబడు కృపకొరకు, సంఘము కదిలి వెళ్ళిపోవుటకు కృపను ఇచ్చును. మనము ఎరిగియున్న సమస్తము గుండా మనము కదిలియున్నాము, అన్ని యుగముల గుండా మనము సమస్తమును పరీక్షించి యున్నాము. దేవుని మర్మములను మనము చూసియున్నాము. ఈ చివరి దినములలో వధువు ఏకముగా సమకూర్చబడు ఆ గొప్ప ప్రత్యక్షతను మనము బిచూసియున్నాము. కాని ఇంకను అక్కడ ఏదోయున్నది. ఇప్పుడున్న దానితో మనము కేవలము వెలగలేము. అక్కడ ఏదో మరొకటి యున్నది. కాని నేను ఊహించుదును, ఆ ముందుకు విప్పబడుట ప్రారంభమైనపుడు... దేవుడన్నాడు, "దానిని ఇప్పుడు

నిలిపియుంచుము. ఒక్క నిమిషము అగుము. ఆ దినమున నేను దానిని బయలుపరుస్తాను. యోహాను, దానిని ఏమాత్రము వ్రాయవద్దు, కారణము అవి దానిమీద సందేహమునిచ్చును. దానిని వెళ్ళనిమ్ము. అది అవసరమైన దినమున నేను దానిని చేస్తాను.

తండ్రీ, ఎన్నో విషయములు ఇక్కడ చెప్పబడవచ్చును. బహుశ సంఘము గ్రహించలేదు. కాని నేను ప్రార్థించుచున్నాను, వారికి దాని విషయమై ఎంతో ఆరాటమును దయచేయును. ప్రభువా, మేము వ్యోమగాముల (%టార్తీశీఖుబ్%) యుగములో యున్నామని, మేము అంతములో యున్నామని వారు వచ్చి చూచుదురుగాక. తండ్రీ, అది వారు కలిగియున్న దానితో నేరము మోపుటలేదని వారు గ్రహించుదురుగాక. అది వారికి కేవలము ఎక్కువ ఎత్తబడు కృపను ఇచ్చుటకు ప్రయత్నము చేయుచున్నది. కారణము ఆ ఘడియ వచ్చును, మనము శరీరమును బాగుచేయుటయేకాక, ఒక రెప్ప పాటులో మార్పుచెందే శక్తిని మనము కలిగియుండవలసియున్నది. క్రీస్తు వారి దేహములకు ఎంత నిజముగా వుంటాడంటే, చివరకు తన గొప్ప మరణము ద్వారా తాను కొనియున్న దానిని మార్చివేయును. గతరాత్రి నేను బోధించిన ఆ గురుతును, వారు ఈ రోజు తీసుకొని, వారిముందు దానిని ఉంచుకొని ఈ వ్యోమగామి (%టాంతీశీఖుబ్%) లోనికి నడిచి వెళ్ళుదురుగాక, తండ్రీ దానిని దయచేయుము, అక్కడ దర్శనములు, లోకము ఎన్నడూ ఎరుగని దేవుని శక్తియున్నది, ఓ దేవా, అక్కడ ఆ దేవుని గొప్ప మర్మములు ఆ ఏడు ముద్రలలో విప్పబడి మనుషులకు తెలియపర్చబడియున్నది. తండ్రీ దానిని దయచేయుము. (9)

అది ఎంత పవిత్రమైనదంటే, నేను తప్పక దానిగూర్చి ఎక్కువ చెప్పకూడదు, ఆయన నాకు ఆదిలో చెప్పినట్లుగా. "దీనిగూర్చి ఏమియు చెప్పవద్దు అన్నాడు". కొన్ని సంవత్సరముల క్రితము మీకు గుర్తున్నదా? అది దానికై అది మాట్లాడుతుంది. ఇతరులకు దానిని వివరించుటకు నేను ప్రయత్నించాను, ఆరీతిగా నేను తప్పుచేశాను.

నా ఉద్దేశ్యము ప్రకారము ఇది అదేయైయున్నది. (నేను దీనిని చెప్పను, ప్రభువు నాకు చెప్పాడు). ఇదే మనము వెళ్ళిపోవుటకు ఎత్తబడు విశ్వాసమును ప్రారంభిస్తుంది. ఇప్పుడు, అది... నేను కొంత సమయము మౌనముగా ఉండవలెను. (10)

సహోదరి హాత్తీరిట్, మొన్నటి దినమున, ఆమె దేనికొరకును అడుగలేదు. ఆమె అక్కడ కూర్చొని యున్నది, కాని ఆమె సరైన దానిని చెప్పింది, అది పరిశుద్ధాత్మను సంతోషపర్చినది. పరిశుద్ధాత్మ తిరిగి మాట్లాడి ఆమెతో చెప్పెను, "హాత్తీ, నీకు ఏది ఇష్టమో అది అడుగుము, నీకు ఏది అవసరమో అడుగుము. అది యధార్థమో కాదో తెలుసుకోండి. ఏదైనా నీవు కోరినది అడుగుము, (ఆమె యొక్క కుంటి సహోదరి ఎండిపోయి అక్కడ పడియున్నది, ఆమె స్వస్థతయూ, ఆమె మంచి శరీర ఆరోగ్యము కొరకు యవ్వనస్థులు (హాత్తీరి కుమారులు) కొండలమీద త్రవ్వకపు పనులు చేసి ఆమె

ఆరోగ్యమును తిరిగి పునరుద్ధించారు. నీవు ఏది కావాలని కోరుచున్నావో దేనినైనా అడుగుము, ఇప్పుడే నీవు అడుగుము. అది ఇప్పుడే తిన్నగా నీయొద్దకు రానియెడల, అప్పుడు నేను ఒక అబద్ధ ప్రవక్తను". అది ఏదో నిజమైనది, కాదా?

యేసు అన్నాడు. "ఈ కొండతో చెప్పండి...." మార్కు (11:22-26). ఏమి జరిగియున్నదో మీరు వినియుంటారు, ఆ పరిచర్యలోనికే మనము ప్రవేశించుచున్నాము. ఇప్పుడు మనము అదే దారిలో పైనయున్నాము. ప్రభువైన యేసు త్వరగా వచ్చును. సంఘములో ఎత్తబడు విశ్వాసమును తప్పక కలిగియుండవలెను. ఒక్క క్షణములో ఒక రెప్ప పాటులో మనము మార్పుచెంది వెళ్ళగలమా, లేక వెళ్ళలేమా. కాని భయపడవద్దు, అది అక్కడే యుంటుంది, అది అక్కడ యుంటుంది. ఈ సంఘము యొక్క శక్తి లేచినపుడు, అది దాని సహోదరులను తెస్తుంది.

అప్పుడు సాధారణమైన పునరుత్థానము జరుగుతుంది (ప్రకటన 20:6). మనము దానికొరకు ఎదురుచూస్తున్నాము. (11)

పరిశుద్ధాత్మ ద్వారా మనము నీతిమంతులుగా తీర్చబడినాము. సేవకులైన మీకు అది తెలియును. మీకు తెలియదా? పరిశుద్ధాత్మయే శుద్ధి చేయును. పరిశుద్ధాత్మయే నింపును. చూశారా, మనము పైకి కదులుచుండగా, పరిశుద్ధాత్మయే ఎత్తబడు విశ్వాసమునిచ్చును. (9)


**=పటపతీపఅఎపం:**

1. మూడు రకముల విశ్వాసులు. పేజి 15
2. కాదేషు నోద్ద ఇశ్రాయేలు. (53-0328) పేజీ. 79.
3. తునాతునకలు అవుతున్న ప్రపంచం (63-1115) పేజి. 193.
4. ఆదికాండం మీద ప్రశ్నలు, జవాబులు (53-0729) సి.ఒ.డి. పేజి 53,260.
5. ఋతువునకు సరిపడ ఆత్మీయ ఆహారం. పేజి. 3.
6. హెబ్రీ 6వ అధ్యాయం. భాగం 2. పేజీ 503.
7, ఎలా మొరపెట్టుచున్నావు పలుకు (63-0714%వీ%) పేజి. 10
8. మొదటి ముద్ర. పేజి 128o142. 8.
9. అవరోహణ లెక్కింపు (64-0209) పేజి. 95o175.
10. యేసువైపు చూసుట (63-1229%జు%) పేజి. 6.
11. పరిశుద్ధ ఆత్మ మీద ప్రశ్నలు, జవాబులు. పేజి 411. పేర 20.